


౧

నరసింహాశాస్త్రి చాలా అదృష్టవంతుడు. ఎం. ఏ. ప్యాసు అయి వుద్యోగాలకు తిరిగి తిరిగి వట్టి "గుమాయి" అయిపోయి చివరకు లా కాలేజీలో చేరాడు. మా భాషలో "గుమాయి" అంటే వెర్రి వెంకటాయిలాగు తిరగటం అన్న మాట. ఎఫ్. ఎల్. ఈడ్చాడు. బి. ఎల్. ఈడ్చి గట్టున పారేశాడు. గట్టున పడి ఆ బి.ఎల్. డిగ్రీ చేపలా టప, టప, కొట్టుకుంది. దానిని చూస్తూ ఒక మయిలు నిట్టూర్పు వదలేశాడు. కోర్టుకు వెళ్ళి రావడమే కాని జేబులో రెండు అణాల డబ్బు లేనా గలగల లాడలేదు. ఎప్పుడున్నా, పసుగులోని కండెలా యీకోర్టునుంచి ఆకోర్టుకు, ఆకోర్టునుంచి యీకోర్టుకు తిరిగాడు తిరిగాడు. ఆస్తి మాస్తి మిగిలిన మూడు వేలకరకులలో రెండు వేలు, రెండేళ్లల్లో హారతికర్పూరం బిళ్ళలా కరిగి చక్కా పోయాయి.

ఈ తిరగడంలో మా నరసింహాయి రెండు రూపాయిల ఖరీదు వేయబడి, రెండు అణాలకు రూపాయిన్నర ఖరీదు వేయబడి, అణాన్నరకు అమ్మబడే "భయంకర నిశాకరుడు" "కోటి రూపాయిల గమ్మత్తు" మొదలయిన రయిల్వే డిటెక్టివు నావల్సు ఎన్ని వందలు కొన్నాడో!

ఒక రోజున గాలిదుమారంలా మాయింటికి చక్కా వచ్చాడు. "ఒరే సోపుసన్ (సుబ్బన్న) పెట్టేశానురా దుకాణం" అన్నాడు.

"కిల్లీలు దుకాణం ఏమిటిరా?"

"ఏడిచావు సరీగా మెదణ్ణి తడుము తెలుస్తుంది."

"మెదళ్ళో వాయువిమానం పెట్టి తిరిగానురా; ఉపలుం."

"ఒరే బడ్డూ! డిటెక్టివు ఏజన్సీ పెట్టానురా. షెర్లక్ హోంసు, హాంలాక్ షియర్సు, లెకాకో మొదలయినటువంటి పాశ్చాత్యపత్తేదార్లకన్న పేరు సంపాదించుకోవాలిరా."

"డబ్బున్నా అయిరన్ సేఫుల భర్తీ."

౨

చెన్నపట్నంలోనే పెట్టాడు పెండ్డాఫీసు. కోరల్ మర్చంటు వీధిలో వాడిబస వెనక, ముందు వాడి ఆఫీసు. ఇగిన్ బాదం నుంచి మూరు మార్కెట్టు నుంచి ఎన్ని వందల డిటెక్టివ్ పుస్తకాలు కొన్నాడో?

కొన్ని నెలలు ఎవ్వరూ రాలేదు. ఆఫీసు గేటు పైబల్లమీద మాత్రం "సుప్రసిద్ధ పత్తేదారు ఎం. ఆర్. నరసింహాశాస్త్రి" అని మాత్రం గుమ్మిడికాయలంత అక్షరాలతో వ్రాసిన బల్ల

కట్టారు. కరపత్రాలో! పోస్టాలపత్రాలో! ఇంగ్లీషు, అరవం, తెలుగు, కన్నడం, మళయాళాలలో లక్షలు అచ్చువేయించి, సిటీ, సిటీ యావత్తు పంచిపెట్టించాడు. పార్కు లోని వింత మృగము అమెరికన్ రేడియోలోని విచిత్రనర మానవుడో అని జనంమాత్రం వందలకొద్ది వచ్చి చూస్తో పోతూవుండే వారు. కాని ఒక్కడయినా వాడిముక్కుపీక! అణాడబ్బులు పోయాయి అని అయినా కేసు తీసుకువచ్చిన పాపాన్ని పోలేదు. ఆఖరు యకరాలు నాలుగు అమ్మి తెచ్చిన మూడు వేలలో మిగిలిన వేయి తెలుపులు యక్షిణీ విద్య నేర్చుకుంటున్నాయి.

3

మా నరిశింహాయి అసలు బక్కవాటు మనిషి. షెర్‌లక్‌హోంసులా అవుదామని సరిగా తిండి తినుట మానివేసి వున్న నాలుగు ప్రాణాలు కళ్లల్లోకి తెచ్చుకున్నాడు. అందుమీద రాక్షసబలం కావాలి, అని కసరత్తు ప్రారంభించాడండి. దాంతో వక రోజున మావాడు పట్టి డిల్లీ అయిపోయి చెమటలు పట్టి వెల్లకితల పడి వున్నాడు. ఆ సమయానికి నేను వెళితినికదా! మాట లేక చెమట పట్టి కసరత్తుగదిలో పడివున్నమా శాస్త్రిని చూచి, నాలుగు దిహాల్లు చురుకులు తగిలించి, దగ్గరవున్న కాఫీహోటల్‌కు పరుగెత్తి నాలుగు డొక్కుల కాఫీ, నాలుగు దోసెలు, వకసేరు వుపమా పట్టుకువచ్చి సేపు సిమిరుతూ సాయింత్రముదాకా తినిపించాను. అల్లావుద్దీను లాంతరు ప్రభావము వల్ల మారినట్టుగా నా కళ్ళ యెదుట గుమ్మడిపండులా తయారు అయినాడు.

"ఒరే నరిశిగా యిలాంటి వెర్రివేషాలు వేశావంటే రెండు గూబ పెసరట్లు బేరం యిచ్చేస్తాను జాగ్రత్త! నీవత్తేదారుతనం పటికిబెల్లంలా నమిలేస్తాను" అన్నాను.

౪

ఆరోజు మధ్యాహ్నము యిద్దరము కూర్చున్నాము. ఒక షావుకారు చక్కావచ్చాడు. తన తోలుపెట్టె ఒకప్రక్కన పెట్టాడు. మాశాస్త్రి "అయ్యా, దయచేయం"డని కుర్చీ చూపించాడు. వుస్సురనుకుంటూ ఆ షావుకారు కూర్చుని మాయిద్దరికేసి తేరిపార చూడ్డం మొదలు పెట్టాడు.



మావాడు:—మీరు కంచినుంచి వస్తున్నారా? షావుకారు రయిలు తలుపులా నోరు తెరిచాడు. ఆశ్చర్యముతో నల్ల గ్రుడ్లు లోపలికి పోయాయి. మావాడు సిగరెట్టు తీసి వెలిగించి రెండు గుక్కలు పీల్చి "యింక మీ కథ చెప్పం"డన్నాడు.

షావుకారు:—మరిదా నేను కంచినుండిదా వస్తునని ఎట్లా తెలిసింది సామీ?

శాస్త్రి:—అదేమిటండీ, మీరు పట్టుబట్టవర్తకులు కాదా?

వెయ్యిరెట్ల ఆశ్చర్యముతో షావుకారు కుర్చీలో వెనక్కు పడ్డాడు.

శాస్త్రి, గుడ్లగూబలాంటి తెలివి అభినయిస్తూ కళ్ళు మూసుకుని సిగరెట్టు పొగ పైకి వదిలి వేస్తూ "యిక చెప్పండి" అన్నాడు.

నాకూ ఆశ్చర్యము వేసింది షెర్‌లాక్ హోంసు జన్మ చాలించి మా గూఫీ శాస్త్రిగా పుట్టలేదుకదా అని ఆశ్చర్యపడ్డాను. షావుకారు నెమ్మెదిగా లేచి కుర్చీ సర్దుకుని కూర్చున్నాడు.

శాస్త్రి:—ఇఖ చెప్పండి.

షావుకారు:—రెండు రోజులక్రిందదా మా యింట్లో నగలపెట్టెదా పోయింది సామీ. రాత్రి పదిరెండు గంటలు కొట్టిందాకా మేము మేలుకుంటిమిదా. మా ఆండవాండ్లు లేచిన్రు. నేను పండుకొంటినిదా. మూడుగంటలకి మావాండ్లు గజిబిజి పడుతోంటే నేనును లేస్తినిదా. మా వాండ్లు నగలపెట్టె పోయింది నగలుపెట్టె పోయింది అని అరిస్తిరి. నాగుండెల్లోదా రాయి పడింది సామీ. మా ఆండవాండ్ల నగలు, మాకోడల పిల్లదాని నగలు, అంతా పదహారువేలు సామి. ఇనప్పెట్టె తెరిచివుంది. దొడ్డి తలుపుదా తెరిచి సామీ పోలీసువాండ్లకుదా చెప్పితిని. వారు వస్తిరి, పోతిరి, చూస్తిరి, గమ్మునదా వూరికుండిరి. పదిహేను దినాలుదా యీపట్నం వచ్చినప్పుడు మీ పేపరు చూస్తుందా అది జ్ఞాపకము వచ్చి నేరుగా యిక్కడకు వూడిస్తిని. తమరుదా వచ్చి, యీకేసు చేయవలె. ఏదో బీదవాడిని. తమరుదా కటాక్షించవలె.

మా శాస్త్రి సిగరెట్టు అయిపోతే యింకోటి వెలిగించాడు. లేచి యిటు అటూ పదిసార్లు పచారు చేశాడు.


"సరే పోదాం పదండి" అన్నాడు.

ఆ సాయంత్రానికి కంచి చేరుకున్నాం. నేను మావాడికి "వాట్‌సన్"ను. అందుకుచేత నేను వెళ్ళక తప్పిందికాదు. షావుకారు మొఖం కంచి దక్షిణాది చీర అంత అయింది, ధైర్యంచేత.

మా శాస్త్రి దుర్భిణీ అద్దం తీసి కోటు, బూట్లు విప్పి యినప్పెట్టె అంతా పరీక్షించాడు. దొడ్డి అంతా పరీక్షచేశాడు. ఇంట్లో వాళ్ళందరినీ ఒక్కొక్కరినే పిలిచి, ప్రశ్నలు వేశాడు. షావుకారి భార్య యిల్లా చెప్పింది.

షావుకారి భార్య:—"అంతకు ముందురోజునదా మావాండ్ల యింటికి వాండ్ల అబ్బాయిదా పుట్టిన రోజుకుదా పోతిమి. సొమ్ములన్ని యినప్పెట్టెలోంచి తీసి సాయంత్రం మళ్ళీ యినప్పెట్టెలో పెట్టి 8 గంటలకుదా తాళం వేస్తిమి. తాళం చెవులు సందుగాపెట్టెలో పెడితిమి. 3 గంటలకు యినుపపెట్టె తెరిచివుందని నేనుదా చూస్తిని. ఇపనపెట్టెదా తెరిచివుంది. తాళం చెవులుదా సందుగాపెట్టెలో వున్నది. సందుగా పెట్టె తాళం చెవి నామెడలోదా కట్టివుంటిని సామీ."

షావుకారి యింట్లో ఒక పనిచేసేమనిషి యెప్పుడు రాత్రిళ్ళు అక్కడే పండుకుంటుంది. ఇంటివారును పోలీసువారును ఆపని మనిషిని దానికి సంబంధించిన మగవాళ్ళను అనుమానపడిరి. పోలీసువారామెను నిర్బంధించి ఖైదులో వేసినారు.



నా గొంతుకలో వెలక్కాయతే కాదు కొబ్బరికాయ గొంతుకడ్డంపడ్డట్టుగా వుందిరా?

నేను:—షావుకారికి తెలియకుండా వుడాయించి అక్కడ నుంచి పెద్ద కేసు మీద అర్జంటుగా వచ్చామని ఒక 'తీగ' యిద్దామా ఏమిటి? లేకపోతే మన మొఖాన్ని పసుపు యింకా ఏవో కలిపి కొడతారు.

"వూఁ" అంటే "వూఁ" అనుకుని లేచి యిద్దరం క్రిందకు దిగివస్తున్నాం మా సూటు కేసులు పుచ్చుకుని. మా సూటు కేసుదగ్గిర మేము వచ్చినప్పటినుంచీ యింకో సూటు కేసు వుంది. అందులో రెండు సూటు కేసులు పుచ్చుకుని చప్పుడు కాకుండా సగం మెట్లు దిగాం. ఎదురుగుండా షావుకారు కొడుకు పెనుభూతంలా తయారయినాడు. నా నెత్తిమీద చలి పిడుగు చల్లగా జారినట్లు అయింది. నా కాళ్ళు ఎక్కడకో మాయమయాయి. మెట్లమీద గుభాలున కూలబడి కూర్చున్నాను.

మా శాస్త్రి పులకా పులకడు మెదలా మెదలడు. రెండు రోజులు తిప్ప వేశాము. ఇల్లంతా గాలించాడు. రెండో రోజు సాయంత్రం షావుకారు మేడ మీద మేము విడిది దిగిన గదిలో వుండగా, నన్ను చూచి "ఒరే సోప్ సన్ను" షెర్లాకుహోంసు పద్ధతులూ చూచాను. ఎడ్గారు వాలాసు పద్ధతులు చూచాను. కలకత్తా దేంవేంద్రనాథుని పద్ధతులూ చూచాను. అరందం పద్ధతీ చూచాను. ఉహూ,

మా శాస్త్రి టూరింగు సినిమాలో చూపించే ఫిలింలా గజగజ వణకుతూ షావుకారు కొడుక్కేసి చెయ్యి చాపి "ఇయ్యదిగో, చు, చూ, చు,—" అన్నాడు.

షావుకారు కుమారుడు మమ్మల్ని ఎగాదిగా చూచి నా స్నేహితుని చేతిలోని పెట్టె చూచాడు. గబగబ వచ్చి మావాడి కాళ్ళు పట్టుకున్నాడు.

—ఇకగి

"స్వామీ! రక్షించు; పోలీసువాండ్లకు చెప్పక నన్ను రక్షించు. మా నాయనతో నన్ను క్షమించుమనిదా సమాధానం చెయ్యవలె" అని శాస్త్రి కాళ్ళు పట్టుకున్నాడు. శాస్త్రి నేను ఒకళ్ళ మొఖము ఒకళ్ళము చూచుకున్నాము.

మా శాస్త్రి ఎక్కడలేని గంభీరము తెచ్చి పెట్టుకుని పైకి వచ్చి, "జరిగిందంతా చెప్పు. నీకు భయము లేదులే" అన్నాడు.

అంతా మళ్ళీ మేడమీదకు వెళ్లాం. షాహుకారికుమారుడు మా శాస్త్రి చేతిలో వున్న సూటుకేసు తీసుకుని తన లోపలిజేబులో వున్న పర్సులో తాళంచెవి తీసుకుని, సూటుకేసును తెరచి, బట్టల మధ్య వుంచిన వెండినగల పెట్టె ఇవతలకు తీశాడు.

మా నోట్లో ఏసెను హల్వా కుక్కినట్లు అయింది.

"స్వామీ మీరుదా కనిపెడుదురు" అని భయపడితిని. అంతపని చేస్తిరి. నేను ఇంగ్లండుకు పోవలెదా కుతూహలం. మా నాయనకు నిండా యిష్టంలేదు. మా అమ్మ సందుగా పెట్టకి వేరొక తాళం వేస్తినిదా. ఆడవాండ్లు పనిలో వుండినప్పుడుదా రాత్రి యినుపపెట్ట తీస్తిని. మళ్ళీ మూయుటకు వ్యవధి లేకపోయినది. నాపెట్టలో దాచి వుంచితిని. మీరుదా వస్తిరి. స్వామీ నాకు నిండా భయం వేశింది. మీ సూటుకేసు మాదిరిదా సూటుకేసు కొని, అందులో నగలుపెట్టె పెట్టి మీపెట్టెలు వద్ద పెట్టితిని. మీరు కనిపెట్టితిరి. ఇంతదా సమాచారం స్వామీ" అని షావుకారు కుమారుడు వణికిపోతూ చెప్పాడు. కంచి గుడిమీద విగ్రహంలా మొఖం పెట్టి మా శాస్త్రి ఇది అంతా నాకు తెలుసు నయ్యా "నీకేమీ యిబ్బంది లేకుండా చేస్తానులే" అన్నారు.

౬

షావుకారు అయిదు వందలు మాశాస్త్రికి, నాకోవందా తాంబూలంలో పెట్టి ముట్ట చెప్పాడు. వులుక్కుండా మెదలకుండా చెన్నపట్నం వచ్చాం. మా శాస్త్రి అదృష్టవంతుడు కాడా మరి? మేము యిద్దరము చెన్నపట్టణం చేరేం. మాగూపీశాస్త్రిని చూచి "ఓరి! బడ్డూ, వాడు కంచినుంచి వస్తున్నాడనీ, పట్టుబట్టలవర్తకుడని ఏలా చెప్పావురా?" అని అడిగాను.

శాస్త్రి:—ఓరి! మట్టితలకాయా, ఆ షావుకారు మనకు ఎదురుగుండా సూటుకేసు పెట్టాడు. చూడలేదేమిటిరా దద్దమ్మా!"

ఓ మావాడు అసాధ్యుడే అనుకున్నాను. మావాడు నిజంగా జ్ఞానం ఉట్టిపడు తున్నట్టి పెట్టాడు మొహం.

మీకు కావలసిన చక్రని యుడుపులు, గుడ్డలు, పలువిధములైన స్వదేశీ సిల్కు చీరలు, జాకెట్టు రకములును

కేశవరామ్ అండ్ కంపెనీ,

1/287, ఎస్ప్లనేడ్ రోడ్డు, మద్రాసున దొరకును. మంచి సరకులు! వెల సరసము!